జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 30 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 7

## పది పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అభినందనలు ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఏప్రిల్29(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పది పరీక్షలు పూర్తయిన తర్వాత,బుధవారం ఫలితాలు విడుదల కావడంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్ 10 పాస్ అయిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఎంతో మంచి మార్కులు

మిగతా 2 లో...



# ప్రజల గడప వద్దకే పరిపాలన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

- 3 నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ
- 4న మెగా జాబ్ మేళా – నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** ప్రజల సమస్యలను వారి గడప వద్దనే పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.బుధవారం కూసుమంచి మండలం

మిగతా 2 లో...

## శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని చారిత్రాత్మక శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో

## కూసుమంచి మండలంలో
# గ్యాస్ దందా

- గ్యాస్ బుక్ చేసుకున్న లబ్ధిదారుల నుండి ఓటీపీలు సేకరణ
- డొమెస్టిక్ గ్యాస్ బండ సుమారు రెండు వేల వరకు విక్రయాలు.
- మంచితనానికి పోతే ఫ్యామిలీలో గొడవలు.
- గ్యాస్ బండ ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇస్తానని నమ్మబలకడం.

**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో ఓ వ్యక్తి భారత్, హెచ్.పి, ఇండియన్, గ్యాస్ లబ్ధిదారుల నుండి గ్యాస్ బుక్ చేసుకున్న లబ్ధిదారుల నుండి మీ ఓటీపీ చెప్పండి మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు గ్యాస్ బండ ఇస్తానని నమ్మబలికి వారి నుండి ఓటీపీ,గ్యాస్ బుక్,ఖాళీ గ్యాస్ బండ, సేకరించి గ్యాస్ బండలు తీసుకుని నిల్వ చేయడం ..

మిగతా 2 లో...



## శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



(మొదటి పేజీ తరువాయి...)

సాదర స్వాగతం పలికారు. స్వామివారికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.పవిత్రమైన ఉత్సవాల వేళ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ, స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి కొలువుదీరిన ఈ క్షేత్రం భక్తుల పాలిట కొంగుబంగారమని కొనియాడారు.రాష్ట్రంలోని రైతాంగం అంతా సుభిక్షంగా ఉండాలని, రైతులపై స్వామివారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన మనసారా ప్రార్థించారు.రైతులే ఈ దేశానికి వెన్నెముక అని,ఆయురారోగ్యాలతో,సిరిసంపదలతో తులతూగాలని స్వామివారిని వేడుకున్నానని తెలిపారు.అన్నదాతల కష్టాలు తీరి,సమృద్ధిగా వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు మంత్రి వెల్లడించారు.ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించానని ఆయన పేర్కొన్నారు.ఉత్సవాల ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు,కమిటీ సభ్యులు చేస్తున్నకృషిని అభినందించారు.ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం తనవంతు సహకారాన్ని అందిస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, ముఖ్య నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం మంత్రికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది.చివరగా భక్తులందరికీ శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

## పది పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అభినందనలు ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

తెచ్చుకొని, పాఠశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి గొప్ప కీర్తిని ప్రసాదించారని, 10 తర్వాత పై చదువులో కూడా మంచి నిర్ణయం తీసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఎవరైనా ఫెయిల్ అయినా నిరుత్సాహపడవద్దని, మళ్ళీ అవకాశం ఉంది కాబట్టి,చదువుకొని పాస్ అయ్యే మార్గాలు ఉన్నాయి కాబట్టి,మంచి ఆలోచనతో చదివి పాస్ కావాలని కోరారు. ఎవరో ఏదో అన్నారని నిరుత్సాహ పడకుండా ధైర్యంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహించాలని అన్నారు. కష్టపడినా ఫలితం రాలేదని నిరాశ చెందవద్దు అన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుంది కాబట్టి, మనం చదివే చదువు బంగారు బాటలకు దారితీస్తుందని, అందరికీ అభినందనలు తెలియజేశారు . మంచి నిర్ణయం తీసుకొని చక్కగా చదువుకోవాలని, చదువుతూనే సమాజా నికి తల్లిదండ్రులకు గొప్ప కీర్తిని ప్రసాదించవచ్చని, భవిష్యత్తు బంగారంలా ఉంటుందని ఆలోచించి పైసలు చదవాలని మనస్ఫూర్తిగా కోరినారు.

## కూసుమంచి మండలంలో గ్యాస్ దందా.

(మొదటి పేజీ తరువాయి...)

వాటిని అవసర మైన గృహదారులకు సుమారు 2000 వరకు గ్యాస్ బండ విక్రయిస్తు న్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఈ దందాలో పాలేరు గ్రామానికి చెందిన కొందరు బలి కావడంతో ఫ్యామిలీలో గొడవలు.. రోడ్డు ఎక్కాయి. గ్యాస్ బండ ఇస్తానని చెప్పిన వ్యక్తి అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేయడంతో తమ భార్యలు గొడవ చేస్తున్నారని వారు వాపోతున్నారు. మంచితనానికి పోతే మమ్మల్ని మోసం చేశాడని ఆరోపిస్తున్నారు. ఇప్పటి కైనా సివిల్ సప్లై అధికారు లు తూతూ మంత్రంగా తనిఖీలు చేయకుండా పూర్తి స్థాయిలో తనిఖీలు చేసి, ఇలాంటి వారిపై కేసు నమోదు చేయాలని గ్యాస్ లబ్ధిదారులు సివిల్ సప్లై అధికారులను కోరుతు న్నారు.

# ప్రజల గడప వద్దకే పరిపాలన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





(మొదటి పేజీ తరువాయి...)

పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతూ ప్రజల ఆశలను గత పాలకులు విస్మరించడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజల వద్దకు పంపించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరించామని అన్నారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా మరోసారి 99 రోజుల ప్రజా ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 13 గ్రామ పంచాయతీలను చేర్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మూడు నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించా



మని, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయడం వల్ల ప్రభుత్వంపై విశ్వాసం పెరగడంతో ప్రజా దర్బార్‌లో వచ్చే దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉంటున్నాయని తెలిపారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను భూభారతి ద్వారా పరిష్కరించామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ సేకరణలో వచ్చిన సమస్యలను కూడా పరిష్కరిస్తూ, పెండింగ్ అంశాలను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ సర్వే చేపడుతున్నామని, రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ నమోదు చేసే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. మనిషికి ఆధార్ కార్డు లాగా ప్రతి భూమికి ప్రత్యేకంగా భూధార్

నెంబర్ ఇచ్చే వ్యవస్థను ప్రవేశపెడుతున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో అమలు చేస్తున్నామని, కూసుమంచి మండలంలో కూడా అమలు జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పాలేరు నియోజక వర్గం ముందుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న పంటలను పెద్ద ఎత్తున రైతులు పండించారని, వాటిని కనీస మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, పంటకు సంబంధించిన చెల్లింపులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.మే 4న ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 80కి పైగా కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని మొదటి క్లస్టర్ పరిధిలో నేడు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వీకరించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ప్రజల గడప వద్దకే పరిపాలన తీసుకు రావడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తుల్లో సంపూర్ణ కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అనంతరం మే 4న జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎలాంటి తరుగులు లేకుండా పంట కొనుగోలు చేయాలి

- **మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి సిపిఎం వినతి.**

**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** మండలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో వరి కాటాలో తరుగు పేరుపై సుమారు 10 కిలోల వరకు వరిలో కోత పెడుతున్నారని ఇది వెంటనే అరికట్టాలని,రైతులు పండించిన పంట రోడ్లపైనే ఆరబోసు ఉందని, ఐకెపి, సొసైటీల ద్వారా పంటలను త్వరగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయన కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్ మాట్లాడుతూ... మండలంలో ముఖ్యంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి పంటలో కాటాల సమయంలో సుమారు 10 కిలోల వరకు పంటలో తరుగు తీస్తున్నారని దీని అరికట్టాలని వారి డిమాండ్ చేశారు.మొక్కజొన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, కాటాలు వేసిన వరి, మొక్కజొన్న పంట



లను లారీలల్లో ఎక్కించి వెంటనే మిల్లర్లకు లేదా గోడం లకు తరలించాలని కోరారు. మండలంలోని పాలేరు గ్రామంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఉన్నారని,అలాంటి భూములను ప్రభుత్వం పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో స్మశాన వాటికలో బోర్ వేసి పైప్ లైన్లు వేయలేదని దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు యడవల్లి రమణారెడ్డి, పాలేరు గ్రామ ఉపసర్పంచ్ వెలిశెట్టి ఉప్పయ్య,సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జగన్మోహన్ రెడ్డి, పందిరి వీరారెడ్డి, కందుల బాబు, నాగిరెడ్డి, జగదీష్ ,ఉమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 957 దరఖాస్తులు...1284 సమస్యలు...!

- ప్రజా దర్బార్ దరఖాస్తుల పై సమీక్ష



**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** మండలం లోని రాయగూడెం లో జరిగిన ప్రజా దర్బార్ లో వచ్చిన దరఖాస్తుల పై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. రాయగూడెం ప్రజా దర్బార్ లో పది పంచాయతీల కు సంబంధించి మొత్తం 1284 సమస్యల పై 957 దరఖాస్తులను అందించారు. ఈ ధరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు అందించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవో యం.యర్రయ్య ఆదేశించారు. స్థానికంగా పరిష్కారం చూపని దరఖాస్తులను ఆయా జిల్లా శాఖ అధికారులకు అందించాలని సూచించారు. దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో సమగ్ర నివేదికల ను అందించాలని సూచించారు. రెవిన్యూ శాఖ కు 'సంబంధించిన 214, వ్యవసాయం 29. పీఆర్ ఏఈ 6, విద్యుత్ శాఖ 88, నీటిపారుదల 1, రహదారులు 1, ఐకేపీ 26, ఉపాధి హామీ పధకం 51, మండల పరిషత్ 245, గృహా నిర్మాణ శాఖ 459 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ యర్రయ్య తెలిపారు. వీటి పై ఆయా శాఖ అధికారులు నివేదికలను తయారు చేయాలని సూచించారు. శాఖల వారీగా సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి.శివ, యంఈవో చలపతిరావు, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ బలోపేతం కు శక్తి వంచన లేకుండా కృషి చేయాలి

- పార్టీ ఆవిర్భావ వేడుకలలో జెండా ఆవిష్కరించిన శ్రీనివాసరావు





**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి :** తెలంగాణ జన సమితి బలోపేతం కు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం పార్టీ జెండా ను ఎగురవేశారు. ఆయన మాట్లాడారు... పార్టీ ని గ్రామ స్థాయిలో మరింత పటిష్టంగా చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. క్షేత్ర స్థాయి లో ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలోనే గ్రామ స్థాయి, మండల స్థాయి కమిటీలు 'వేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. మే 12 న హైద్రాబాద్ లో జరిగే ప్లీనరీ కి ప్రతీ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, వెంకటేశ్వర్లు, బోయిన రామనాధం పాల్గొన్నారు.

## జనగణన కు మెటిరియల్ అందజేత



**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** జనగణన కు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. మూడు రోజుల పాటు మండల కేంద్రంలో ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్స్ లకు శిక్షణ అందించారు. బుధవారం ముగింపు సందర్భంగా వారికి మెటిరియల్ ను అందించారు. నేలకొండపల్లి డిప్యూటీ తహాశీల్దార్ కనకం నరసింహారావు చేతుల మీదుగా సామాగ్రి,పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జనగణన లో ఎలాంటి తప్పిదాలు లేకుండా సమగ్రంగా క్షేత్ర స్థాయిలో చేపట్టాలని సూచించారు. ప్రతీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయటంతో పాటు ప్రభుత్వం కు అవసరమైన గణాంకాలను సేకరించాలని సూచించారు. మహా ఘట్టం ను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యావంతులు, మేధావులు, యువకులు స్వీయ గణన చేసుకున్నప్పుడు అధికారులు ఇంటికి వచ్చినప్పుడుపత్రాన్ని చూపితే సరిపోతుందన్నారు. అందులో అడిగే 34 ప్రశ్నలకు సమాధానం సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఉపాధ్యాయులు టి.వెంగళరావు, తొర్తి సురేష్, గోవిందరావు, హరిత, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో యువకుడు మృతి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** మండలంలోని మంగాపురం తండాకు చెందిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్తియ శ్రీనివాసరావు పెద్ద కుమారుడు పాల్తియ లెనిన్ (23) వడదెబ్బతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం ఎండ తీవ్రతకు లెనిన్ అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమించడంతో సాయంత్రం ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11 గంటల సమయంలో మరణించారు.లెనిన్ మృతి పట్ల సీపీఐ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పార్థివ దేహానికి పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కారు పల్టీ...ముగ్గురు కు తీవ్ర గాయాలు






**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** రోడ్డు ప్రమాదంలో కారు పల్టీకొట్టిన ఘటన లో ముగ్గురు కు తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, హుజుర్నగర్ కు చెందిన రావులపాటి జగదీష్, ఆహాల్యరాణి, శ్రీలత లు బుధవారం కారు లో హుజుర్నగర్ నుంచి కారులో ఖమ్మం బయలుదేరారు. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి శివారు వద్ద కు రాగానే ఎదురుగా గడ్డి ట్రాక్టర్ దగ్గర గా రావటంతో సడన్ బ్రేక్ వేశారు. దీంతో కారు పల్టీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు కు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు హైవే అంబులెన్స్ ద్వారా తీసుకొచ్చారు. వైద్యులు ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## పదవ తరగతి ఫలితాల్లో మధిర మైనారిటీ గురుకుల పాఠశాల జయకేతనం




**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో జిలుగుమాడులో గల మధిర మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు 2026 SSC ఫలితాల్లో 100% పలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్. షమీమ్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం పేద మైనారిటీ విద్యార్థుల కోసం స్థాపించిన మైనారిటీ గురుకుల విద్యాసంస్థలు 5వతరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు విద్యార్థులకు ప్రవేశాలు కలిస్తుంది. నాణ్యమైన విద్య, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించి వివిధ రంగాలలో ఉత్తమ శిక్షణ అందిస్తుంది.ఈ అవకాశాన్ని మధిర నియోజక వర్గ విద్యార్థుల తల్లితండ్రులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. షేక్. నాగుల్ మీరా – 535యస్. భార్గవ్ రామ్ – 524సి.హెచ్. గోపీ చంద్ – 522షేక్. అష్రఫ్ అలీ – 515షేక్ .మొహమ్మద్ అన్వర్ –512 లు అత్యధిక మార్కులు సాధించారు. తొమ్మిది మందికి పైగా విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ షేక్ షమీమ్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## మండలం 90.26 శాతం ఉత్తీర్ణీత







**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి:** మండలం లోని పదో తరగతి ఫలితాలలో 90.26 శాతం ఉత్తీర్ణీత సాధించారు. మొత్తం పదో తరగతి 421 మందికి గాను 380 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 313 మందికి గాను, 279 మంది ఉత్తీర్ణీత తో 89.14 శాతం సాధించారు. బోదులబండ ఉన్నత పాఠశాలలో 16 మంది కి 16 మంది తో నూరు శాతం ఉత్తీర్ణీత సాధించారు. ఎవస్క్రీన్, చైనత్య భారతి పాఠశాలలు నూరు శాతం సాధించాయి. కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాల కు చెందిన 600 మార్కులకు గాను, కె. సాయి ఆశ్విత 578 అత్యధిక మార్కులు సాధించింది. సింగారెడ్డి గురుకుల పాఠశాలలో 79 మంది కి 76 మంది ఉత్తీర్ణీత సాధించారు. వారిలో పి.ఉషాశ్రీ 556 మార్కులు, జెస్సికా 550 . మార్కులు సాధించారు. 500 మార్కులు 13మంది సాధించారు. మండలం లోని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మండల' విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు శుభాకాంక్షలు తెలిపారు.

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్ వి అకాడమీ పాఠశాల



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినపదో తరగతి ఫలితాలలో ఎర్రుపాలెం ఎస్ వి అకాడమీ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ మరియు డైరెక్టర్ మిర్యాల శ్యాం ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి 20 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 20 మంది అత్యధిక మార్కులతో పాసై 100% ఉత్తీర్ణత సాధించారని రమ్యశ్రీ 566 మార్కుల తో పాఠశాల టాపర్ గా నిలిచినది ఆయన పేర్కొన్నారు . ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను మిరియాల శ్యాంప్రసాద్ ప్రిన్సిపాల్ మరి యు ట్రెజరరీ సతీష్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులను అందించారు

## మాటూరు హైస్కూల్ పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు

- మొదటి రెండవ స్థానలలో వి.సిరి చందన బాణాల సుశాంత్ రామ్



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధి లోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబర్చింది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. పదో తరగతిలో మొత్తం 24 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ పాస్ అయ్యారని తెలిపారు.బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఘన విజయాన్ని నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో అత్యధికంగా వి.సిరి చందన 555 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.బాణాల సుశాంత్ రామ్ 526 మార్కులు, వి. నిహారిక 522 మార్కులు, ఎం. తేజ 518 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు.ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు అభినందించారు. పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించడం పట్ల గ్రామస్తులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## విజయవంతంగా ముగిసిన జనగణన

- ఎన్యూమరేటర్, సూపర్వైజర్ ల ట్రైనింగ్ కు బోనకల్ తహసిల్దార్ రమాదేవి హాజరు







**బోనకల్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** మండలం లో గత ఆరు రోజుల నుంచి రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు .మొదటి విడత శిక్షణా తరగతులు ఈనెల 24,25,26 తేదీలో నిర్వహించగా,రెండోవ విడత శిక్షణా తరగతులు ఈనెల 27 న ప్రారంభం అయి 29 (నేటితో ) ముగిసాయి.బుధవారంతో బోనకల్ మండలం కు సంబంధించిన ఎన్యూమరేటర్, సూపర్వైజర్ లకు ట్రైనింగ్ పూర్తయింది. ఎన్యుమరేటర్ , సూపర్వైజర్ల ట్రైనింగ్ కు బోనకల్ తహసీల్దార్ మద్దెల రమాదేవి హాజరయ్యారు. ముగింపు సభకు హాజరైన తహసిల్దార్ ఇండ్ల జనగణన, ఇండ్ల జాబితాకు సంబంధించిన సూచనలు తెలియజేశారు.ఇందులో సుమారు 90 మంది శిక్షకులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి పుల్లయ్య పాల్గొని జనగణన 2027 ను విజయవంతం చెయ్యాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాలకు మాస్టర్ ట్రైనర్లు గా టి. రత్న కుమార్ , జల్లా విశ్వనాథం వ్యవహరించారు. శిక్షణా తరగతులకు కోఆర్డినేటర్ గా ఏ ఎస్ ఓ నజీర్, టెక్నికల్ అసిస్టెంట్ గా పాల్ వ్యవహరించారు.

# ఎస్ ఎస్ సి ఫలితాలలో షైన్ హై స్కూల్ ప్రభంజనం

- ఉత్తమ ఫలితాల సాధనలో మరోసారి పై చేయి
- 500 మార్కులు సాధించిన విద్యార్థులు 17 పైనే







**బోనకల్, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలలో షైన్ హై స్కూల్, మండలం లో వున్న ప్రైవేట్ స్కూల్స్ అన్నిటిలోప్రథమ స్థానం లో నిలిచింది.వై యశ్వంత్ కృష్ణ 565/600. మార్కులు సాధించి మండలం లో వున్న ప్రైవేట్ స్కూల్స్ అన్నిటిలో టాప్ మార్క్ సాధించినవాడిగా నిలిచాడు. బి.ఉపేంద్ర, 546 మార్కులు సాధించి ద్వితీయ స్థానం లో, సిహెచ్ కౌశిక్, 544 సాధించి తృతీయ స్థానం లో నిలిచారు. ఇలా 17 మంది విద్యార్థులు 500 కు పైగా సాధించారు. 100కి 100 శాతం పిల్లలు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ షేక్.అన్వర్ పాషా మాట్లాడుతూ.. విద్యార్థులకి అభినందనలు తెలిపారు. వంద శాతం ఉతీర్నత సాధించినందుకు చాలా సంతోషం గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..ఈ అభినందన సభ లో డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 10 పరీక్షా ఫలితాల్లో సదాశివునిపాలెం విద్యార్థుల విజయ దుందుభి



**సత్తుపల్లి ఏప్రిల్29(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని సదాశివుని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రకటించిన పది ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.100% ఉత్తీర్ణత, నియోజకవర్గ స్థాయిలోనే టాపర్‌గా గుడె లాస్య ప్రసన్న (578) బుధవారం విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని గుడె లాస్య ప్రసన్న 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించి, సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో ప్రథమ స్థానంలో నిలిచి,పాఠశాల కీర్తిని దశదిశలా చాటింది.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన 26 మంది విద్యార్థులూ ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాలను నమోదు చేయడం విశేషం. కేవలం ఉత్తీర్ణత మాత్రమే కాకుండా, నాణ్యమైన విద్యకు నిదర్శనంగా 8 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి జయకేతనం ఎగురవేశారు. 500 మార్కులకు పైగా సాధించిన మెరిట్ విద్యార్థుల వివరాలుగూడే లాస్య ప్రసన్న 578 (మండల ప్రభుత్వ పాఠశాలల టాపర్ )ఆర్. బాల శ్రీలక్ష్మి 553,జీ. చైత్ర 552,కే.రితీష్‌కుమార్ 544,ఆర్ పద్మశ్రీ 536,ఎస్ డి అబ్దుల్ రెహ్మాన్ 533, యం.నవ్యశ్రీ 529,జీ.హర్షిత 508,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దమ్మలపాటి కమలకుమారి మాట్లాడుతూ.. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయ బృందం యొక్క అంకితభావం, మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని,హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ఫలితాలు సాధించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఇంగ్లీష్ మీడియంలో మొదటి బ్యాచ్ లోనే ఇంతటి ఘనవిజయం సాధించడం పట్ల స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామ సర్పంచ్ పెద్దలు మరియు విద్యాశాఖ అధికారులు అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజయ్ కుమార్,శ్రీనివాస రెడ్డి, పుల్లారావు, గౌరీ కుమారి శిరీష,రజిని,సుకన్య,కంభంపాటి వెంకటేష్, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. అధ్యాపకురాలు యన్. సవిత కు డాక్టరేట్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక యస్.బి.ఐ.టి.ఇంజనీరింగ్ కళాశాల సి.యస్.ఈ.విభాగపు సహాయ ఆచార్యురాలు నటువ సవిత కు చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల ఛైర్మన్ గుం డాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. డేటా ఇంటిగ్రిటీ వెరిఫికేషన్ అండ్ హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ ఎనేబుల్డ్ ఇన్‌ట్రూషన్ డిటెక్షన్ ఇన్ క్లౌడ్‌కంప్యూటింగ్ ఎన్విరాన్మెంట్స్ అనే అంశం పై డా ఇ. సాయికిరణ్ పర్యావేక్షణలో తను చేసిన పరిశోధనకు గాను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి పట్టాను పొందినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెక్యూరిటీ,డీప్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలపై పరిశోధన ద్వారా తన అనుభవం విద్యార్థులకు, సి.యస్.ఈ విభాగ అభివృద్ధికి దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగ నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, యాజమాన్యం డా ఎన్. సవితను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజీఎం పర్సనల్ కి ఘన సత్కారం

- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి ఏప్రిల్29(ప్రజా జ్యోతి)**కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ ఏ.జి.యం మోహన్ రావు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ,సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఐ.ఎన్.టి .యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి సంస్థల పని చేసిన అన్ని సంవత్సరాలు కంపెనీకి, ఎంతో నిబద్ధతగా పని చేశారని, వారి సేవలను కొనియాడారు. వారి రిటైర్మెంట్ శేష జీవితం ఎంతో ఆనందదాయకంగా సంతోషంగా, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని, ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ భాస్కర నాగ ప్రకాష్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో అత్యధిక ఫలితాలు







**బోనకల్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల అత్యధిక ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. డి లావణ్య 600 మార్కులకు గాను 527 మార్పులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. వి సింధు 600 మార్కులకు గాను 515 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. బి నవ్య 600 మార్కులకు గాను 503 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. అత్యధికంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సక్కుబాయి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# ఆధ్యాత్మిక శోభితం.. కోక్యాతండా

- కన్నులపండువగా కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ
- వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 29 ప్రజా జ్యతి** కూసుమంచి మండలంలోని కోక్యా తండాలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రోచ్చారణలతో మారుమోగిన తండా ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు.

## పదవ తరగతిలో విజయం సాధించిన విద్యార్థులకు సండ్ర అభినందనలు



**వేంసూరు ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు మాజీ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలియజేసారు. మీ శ్రమ, పట్టుదల ఈ విజయానికి కారణం___ భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. అలాగే ఆశించిన ఫలితాలు రాకపోయిన విద్యార్థులు నిరుత్సాహపడవద్దు. జీవితంలో విజయం ఒకసారి వచ్చినది కాదు___ కృషి చేస్తే తప్పకుండా సాధించగలుగుతారు. ఈ ఫలితం మీ ప్రయాణంలో ఒక చిన్న దశ మాత్రమే మరింత ధైర్యంగా ముందుకు సాగాలిఅని .ఈరోజు మీడియా ముందు చెప్పుకొచ్చారు.

## 10 ఫలితాలలో 'ప్రగతి' విజయకేతనం

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**
బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక ప్రగతి మోడల్ స్కూల్ విజయకేతనం ఎగరవేసింది. జి ప్రణవి అనే విద్యార్థి 569 మార్కులు సాధించడం జరిగిందని, ప్రగతి మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయులను, ప్రగతి మోడల్ స్కూల్ యాజమాన్యం ఘనంగా అభినందించారు.



G.PRANAVI
H.T.NO-2631104448 (569)

## అన్నేపోగు రాములు చిత్రపటానికి ఘనంగా నివాళులులు

**చింతకాని ఏప్రిల్ 29ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండలంలోని నాగులవంచ గ్రామానికి చెందిన అన్నేపోగు రాములు కొద్ది రోజుల క్రింద అనారోగ్యంతో మరణించడం జరిగింది. అన్నేపోగు రాములు చిత్రపటానికి పూలమల వేసి ఘనంగా నివాళులు అర్పించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు నారగని శ్రీను.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారగని శ్రీను వార్డ్ నెంబర్ అన్నేపోగు రవి (ప్రజాజ్యోతి) రిపోర్టర్ షేక్ సైదులు, అన్నేపోగు నితిన్, అన్నేపోగు బాబు, మొండితోక సైదులు, కుక్కల రమేష్,బొజ్జ బాబు, బొజ్జ వెంకటరశ్వర్లు, బొజ్జ గోపి, అన్నేపోగు నావదిప్, రవి, బలవంతపు రాజు, బలవంతపు కరుణాకర్, మొండితోక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు మల్లూరు బిడ్డ కు పదోతరగతి లో 534

**వేంసూరు ఏప్రియల్29 ప్రజాజ్యోతి** వేంసూరు లో నివాసముంటూ విలేకర్ గా పనిచేస్తున్న మల్లూరు చంద్రశేఖర్ ఏకైక కుమార్తె మల్లూరు సత్య సృజన బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాలలో 534 మార్కులు సాధించి విజయ బావుట ఎగురవేసింది.అట్టి విషయం తెలుసుకున్న వేంసూరు, సత్తుపల్లి మండలాల సీపీఎం శ్రేణులు,తోటి జర్నలిస్టులు సృజన కు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




## 10వ తరగతి ఫలితాల్లో మండలం నూరు శాతం ఉత్తీర్ణత






**కారేపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో సింగరేణి మండలం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది.మండలంలోని 16 పాఠశాలల నుండి 581 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందరూ ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన మహ్మద్ శాబానం సుల్తానా 564మార్కులతో మండల ప్రథమ, వి. మోహిత, తెలంగాణ మోడల్ పాఠశాలకు చెందిన మీనాక్షి 561 మార్కులతో ద్వితీయ, వీర వెంకట సృజన 560 మార్కులతో తృతీయ స్థానాలలో నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజుతోపాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పది ఫలితాల్లో జీళ్ళచెర

**పాలేరు ఆర్.సి పాలేరు 29 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన చిలకమర్రి స్వామినాథ్ చార్యులు, శ్రీవిద్య దంపతుల కుమార్తె దీక్షిత పదోతరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. ఖమ్మం లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుకున్న దీక్షిత 588 మార్కులు సాధించి కూసుమంచి మండలంలో టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## పదో తరగతి ఫ
## రెయిన్బో విద్యా

- మండలంలో ప్రథమ స్థాన



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్బో పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యధిక మార్కులు సాధించారు. మండలంలోని అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పెరుగు శశికుమార్ 576, అక్షయ 575, హర్షిత 567 మార్కులు సాధించారు. పరీక్ష
మంది విద్యార్థులు 500 పైగా మార్కుల
చాటారు. ఈ సందర్భంగా గ్లోబల్ రెయ
డెంట్ మహమ్మద్ ఇర్షాద్ మాట్లాడుత
మార్కులు సాధిస్తున్నారని , గత పది స
స్థానానికి కైవసం చేసుకోవడం సంతోష

## అప్పాయిగూడెం గిడ్డం
## నిల్వ ప్రక్రియన

- మార్కెట్ కమిటి చైర్మెన్ బ



**కారేపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయాలని ఉద్దేశంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆ
జొన్న నిల్వ చేసేందుకు గత 5 సంవత్సర
యిగూడెం గిడ్డంగిని సింగరేణి మండల
గిలో మొక్కజొన్నల నిల్వ ప్రక్రియను రిబ్బ
చైర్మన్ బానోత్ రాంబాబు బుధవారం
స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ దం
రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాల
ట్టిసంధ్యరాణి, అప్పాయిగూడెం సెక్రట
లసం భద్రం, గుగులోతు భీముడు,వార్డు
మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరు
ప్రారంభం కావటానికి కృషి చేసిన వైరా
ఇల్లందు ఎమ్మెల్యే కొర్రం కనకయ్య లకి
జ్ఞతలు తెలిపారు.

## నారాయణ స్కూల్ పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం





**సత్తుపల్లి ఏప్రిల్29(ప్రజా జ్యోతి)**కాకర్లపల్లి రోడ్డు లో గల నారాయణ పాఠశాల 10వ తరగతి బుధవారం ప్రకటించిన ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి శాతం 100% ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలు పాఠశాల యొక్క నాణ్యమైన బోధనను మరోసారి రుజువు చేశాయి.ఈ సందర్భంగాకంబాకపాటి లాస్యశ్రీ 591 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా,మారం.సోఫియా 587 మార్కులతో ద్వితీయ స్థానం,పోలా.తాప్సిక శ్రీ 586 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. అదేవిధంగా 24 మంది లో 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.15 మంది 550 పైన మార్కులు సాధించారు.మొత్తంగా పాఠశాల సగటు 549.6 మార్కులు నమోదయ్యాయి.ఈ విజయంపై ఏజీఎం రాంకీ , ఆర్ ఐ క్రాంతి ప్రిన్సిపల్ రామ్మూర్తి, హై స్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ , అకడమిక్ డీన్ రవీంద్ర , 10వ తరగతి ఇన్‌చార్జ్ క్రాంతి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. వారు విద్యార్థుల కృషి పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్ఎస్సి ఫలితాలలో జడ్పిహెచ్ఎస్ మర్లపాడు ప్రభంజనం




**మధిర ప్రజా జ్యోతి** బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడుకు చెందిన కుమారి నరేడ్ల లక్ష్మీ తిరుషారెడ్డి 573 మార్కులతోనూ మరియు వడ్డెరపు ఉమాదేవి 566 మార్కులతోను మధిర మండలంలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారని వీరి విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. భీమరాజు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరంతర కృషి ఉపాధ్యాయుల సమర్థవంతమైన బోధన ఈ విజయాలకు మూలమయ్యాయని విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రధానోపాధ్యాయులు అభినందించారు. మొత్తం పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 500 లకు పైగా మార్కులు ఐదుగురు సాటించారని పాఠశాలలో పరీక్షకు హాజరైన 20 మంది విద్యార్థులలో ఒక్క విద్యార్థిని గణితంలో ఫెయిల్ అవ్వగా మొత్తం 95% ఫలితాలతో మర్లపాడు ఉన్నత పాఠశాల విజయకేతనం ఎగురవేసింది. ఈ విజయం పట్ల గ్రామ సర్పంచ్ వేల్పుల వెంకటరావమ్మఅమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నెల్లూరి నాగమణి ఉప సర్పంచ్ సూరంశెట్టి రాము గ్రామ పెద్దలు సూరంశెట్టి కిషోర్ , నాగభూషణం వేమిరెడ్డి పెదనాగిరెడ్డి శీలం వెంకట రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మర్లపాడు విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ కలిగి ఉన్నత విజయాల వైపు దూసుకెళుతున్నారని పాఠశాల అభివృద్ధి పథంలో పయనిస్తోందనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పడిపోతున్న సందర్భంలోనూ విద్యార్థుల సంఖ్య పెరగడానికి,తల్లిదండ్రులలో పాఠశాల పట్ల నమ్మకం పెరగడానికి ఈ ఫలితాలు ఎంతో దోహదపడుతున్నాయని కొనియాడారు.విద్యార్థుల విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రమాదేవి ,వీరయ్య వెంకటేశ్వర స్వామి కోటా రెడ్డి బంగారు రవి సోనీ రామకృష్ణ నాగూర్ సాహెబ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# పదవ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు

- ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
- ర్కులు తక్కువ వచ్చిన విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దు.
- మళ్లీ ఉన్నత విద్యను కొనసాగించాలి
- విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రులు,గురువుల పాత్ర ఎంతో కీలక
- గ్రామంలో విద్యాభివృద్ధి కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తుంది
- బోనకల్ గ్రామ సర్పంచ్



**బానోతు జ్యోతి,ఉప సర్పంచ్ బానోతు కొండ**

**బోనకల్,ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** పదవ తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహం నింపేలా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ సందేశం అందించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.వారు మాట్లాడుతూ... మార్కులు అనేవి విద్యార్థుల జీవితాన్ని నిర్ణయించే ఒక భాగం మాత్రమే. కొంతమంది విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చినా, మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలి.ఉన్నత విద్యను కొనసాగిస్తూ తమ లక్ష్యాలను సాధించాలి" అని సూచించారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రులు, గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, "విద్యార్థులు మంచి దారిలో ముందుకు సాగేందుకు కుటుంబ సభ్యులు, గురువులు అండగా నిలవాలి.వారి ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారు" అని అన్నారు. అదేవిధంగా బోనకల్ గ్రామంలో విద్యాభివృద్ధి కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం సాయి శక్తులతో కృషి చేస్తోందని వారు తెలిపారు. గ్రామంలోని విద్యా వసతులను మెరుగుపరచడం, విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అం దించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. ప్రతి విద్యార్థి తన ప్రతిభను నమ్ముకుని కృషి చేస్తే భవిష్యత్తులో మంచి స్థాయిని అందుకుంటారని తెలియజేశారు.

## టాలెంట్ స్కూలు ప్రతిభ.. 580 మార్కులు సాధించిన మహేష్



**సత్తుపల్లి ఏప్రిల్29(ప్రజా జ్యోతి )**బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి పాకనాటి మహేష్ కు 580 మార్కులు సాధించడం జరిగిందని, టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, మొత్తం 47 మంది విద్యార్థులలో 34 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించడం, ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయులను, టాలెంట్ స్కూల్ యాజమాన్యం ఘనంగా అభినందించారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**బోనకల్, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలోకి వెళితే.. మండల పరిధిలోని చిన్న బీరువల్లి గ్రామానికి చెందిన బొంగా గోపీనాథ్(30) తన ఇంటి పరిధిలో గల మోటర్ ను రిపేర్ చేస్తుండగా ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్ కు గురై అపస్మారక స్థితిలోకి చేరాడు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కవల పిల్లలు ఉన్నారు. మృతుడు గోపీనాథ్ గ్రామంలో అందరితో మంచితనంగా ఉండేవాడని గ్రామస్తులు అన్నారు. గోపీనాథ్ మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గోపీనాథ్ మృతితో వారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. గోపినాథ్ కుటుంబ సభ్యులకు గ్రామస్తులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తిర్లాపురం గ్రామంలో లారీలు రాక మొక్కజొన్న రైతులు ఇబ్బందులు




**చింతకాని ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పరిధిలోని తిర్లాపురం వంటి ప్రాంతాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు సకాలంలో రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపులో జాప్యం, క్వింటాల్‌కు ₹1,600–₹1,700 మధ్య ధర పడిపోవడం మరియు అకాల వర్షాల కారణంగా పంట కల్లాల్లోనే తడిసిపోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్య సమస్యలులారీల కొరత & జాప్యం కొనుగోలు కేంద్రాల్లో వేలాది బస్తాలు తరలింపు కోసం పడి ఉండటంతో, లారీలు సకాలంలో రాక రైతులు పడిగాపులు కాస్తున్నారు.తక్కువ మద్దతు ధర క్వింటాల్‌ధరమార్కెట్‌లో ₹1,600 – ₹1,700మధ్య మాత్రమే ఉండటంతో రైతులు నష్టపోతున్నారు.అకాల వర్షాలు కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన ధాన్యం, అకాల వర్షాలకు తడిసిపోతోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం సకాలంలో స్పందించి లారీలను సమకూర్చకపోతే రైతులు మరింత నష్టపోతారని, రవాణా సౌకర్యాలు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు తిర్లాపురంగ్రామం మొక్కజొన్న రైతులునాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సి ఓ శ్రీనివాసరావు గారికి గత 15 రోజుల నుండి మొక్కజొన్న కాటాలు అయ్యాయి,లారీలు కొరత వల్ల మొక్కజొన్న బస్తాలు పంట పొలాల్లో నిల్వ ఉన్నాయి మా గ్రామం పట్ల త్వరగా స్పందించి త్వరగా లారీలు పంపించవలసిందిగా మొక్కజొన్న రైతుల ఆవేదన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, బండి సైదులు, మడిపల్లి సైదులు, గోద వెంకన్న, కొమ్ము చందద్రావు, దారెల్లి సురేష్, గోగుల రామ్మూర్తి, మడిపల్లి పెంటయ్య, మడిపల్లి రామకృష్ణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో గురుకుల పాఠశాల ప్రతిభ

- అభినందించిన కళాశాల యాజమాన్యం

**బోనకల్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):**పది ఫలితాలలో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. 76 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 75 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలలో మొత్తం 99 % శాతం ఉత్తీర్ణత సాధించారు. 24 మందికి పైగా విద్యార్థులు 500 మార్కులు సాధించారు. కే ఆకాంక్ష 600 మార్కులకు గాను 571 మార్కులు సాధించి ప్రథమ స్థానంగా నిలిచింది. కే మౌనిక 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. వారితోపాటు మిగతా విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి కళాశాల ప్రతిభను కాపాడారు. అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ కళాశాల యాజమాన్యం అభినందించారు.

# అర్జీ ఏదైనా.. పరిష్కారం పక్కా...





- మూడు నెలల్లోగా పెండింగ్ సమస్యలన్నీ క్లియర్...
- సాదాబైనామాలకు 45 రోజుల్లోనే విముక్తి...
- త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ..
- ఆరెంపుల క్లస్టర్ 'ప్రజా దర్బార్ 'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గర్జన..

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రజా ప్రభుత్వం ప్రజల ముంగిటకే వచ్చిందని, ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్ 'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

### ››› గడువులోగా పరిష్కారం.. అధికారులకు ఆదేశం...

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "సాధారణ సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం. ఇక ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు గరిష్ఠంగా 3 నెలల గడువు విధిస్తున్నాం. ఈలోపు ప్రతి దరఖాస్తుకు ఒక స్పష్టమైన పరిష్కారం చూపడమే మా లక్ష్యం" అని ప్రకటించారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సాధాబైనామా సమస్యలను 45 రోజుల్లోనే కొలిక్కి తెస్తామని కీలక ప్రకటన చేశారు.

### ››› పేదల సొంతింటి కల.. మా బాధ్యత...

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇళ్లు లేక ఇబ్బంది పడ్డ పేదలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తూ పారదర్శకత పాటిస్తున్నాం అని తెలిపారు. త్వరలోనే రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు. రూరల్ మండల పరిధిలోని 12 గ్రామాల్లో గత రెండున్నరేళ్లలో రూ.386 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

### ››› అన్నదాతకు వెన్నుదన్నుగా....

రైతుల సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. రూ. 20,656 కోట్లతో 25 లక్షల మందికి రైతు రుణమాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల కోసం వేచి చూస్తున్న అర్హులకు త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల చీఫ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి ఖమ్మం రూరల్ విలేకరుల వినతిపత్రం...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఖమ్మం రూరల్ మండల విలేకరులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆరేంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో విలేకరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సమస్యను పరిశీలించి త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విలేకరులు వెంకటేశ్వర్లు , ఉపేందర్ (ఆంధ్రజ్యోతి)( సాక్షి), రంగారావు (ఆంధ్రప్రభ), లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ), అశోక్ (ప్రజాపక్షం), వెంకట్ (జనం సాక్షి), మురళి (ఉదయం) పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథ


**మధిర ప్రజా జ్యోతి** బంజారా కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల అన్నదాన కార్యక్రమంలో భారీగా పాల్గొన్న భక్తులు మధిర బంజారా కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా దేవాలయ సన్నిధిలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసా మని దేవాలయ పాలక మండలి చైర్మన్ మల్లాది వాసు ప్రధాన కార్యదర్శి రేగళ్ల సునీత బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతా రామనాథం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం రంశెట్టి కిషోర్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు వారు తెలియజేశారు. ఈనెల 25 నుండి 29 వరకు ఐదు రోజులపాటు జరిగిన స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలలో భక్తులు వేలాదిగా పాల్గొనడం ఆనందంగా ఉందని ఆ స్వామివారి కృపతో భక్తులందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మహా అన్నదాన కార్యక్రమంలో దేవాలయ మాజీ అధ్యక్షులు కళ్యాణపు పుల్లారావు గొండేల ముత్తయ్య గంగవరపు వీరా రెడ్డి గుర్రం ప్రమీల రామారావు 8వ వార్డ్ కౌన్సిలర్ యన్నం కోటేశ్వర రావు 10వ వార్డు కౌన్సిలర్ బోడేపూడి రేవతి 9వ వార్డు కౌన్సిలర్ యరమదాసు చారులత 17వ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నా, అద్దంకి రవికుమార్ దేవాలయ కమిటీ సభ్యులు కొంగర మురళి చీదిరాల సత్యనారాయణ చెడే రామకోటేశ్వరరావు కొనకంచి అప్పారావు దొండపాటి వెంకటనారాయణ గార్లపాటి సత్యనారాయణ ఆవుల శ్రీనివాసరావు కోనేటి శ్రీనివాసరావు జొన్నలగడ్డ శ్రీనివాసరావు అయిలూరి వెంకటరామిరెడ్డి ధీరావత్ మాధవి గడ్డం జ్యోతి కాజా శ్రీదేవి దేవాలయ గౌరవ సలహాదారులు పుతుంబాక కృష్ణప్రసాద్ కటకం నరసింహారావు తదితరులు హాజరయ్యారు. మధిర పట్టణ, పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.





# సాయి మెరిట్ హైస్కూల్ లో విద్య కుసుమాల సందడి

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత.




**ముదిగొండ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి** ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామంలో విద్యాకుసుమాలు వికసించాయి. స్థానిక సాయి మెరిట్ హైస్కూల్ పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. ఈ ఏడాది పరీక్షలకు హాజరైన 31 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. నూటికి నూరు శాతం ఫలితాలను సాధించడం ద్వారా ఈ పాఠశాల మండలంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.ప్రతిభావంతులైన విద్యార్థుల జాబితాలో బెజవాడ మానస 580 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె అడుగుజాడల్లోనే నడుస్తూ కోయ హేమ 571 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరిద్దరితో పాటు మరో 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం. కేవలం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యధిక మార్కులతో మెరుగైన ఫలితాలు రావడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ విజయోత్సాహంపై పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య మరియు ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు స్పందిస్తూ విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల క్రమశిక్షణతో కూడిన బోధన, తల్లిదండ్రుల సహకారమే ఈ గెలుపుకు పునాదులని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.బోధనలో నిబద్ధతను చాటుతూ విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు నారాయణ, నాగబిక్షం, ప్రసన్న, శ్రీనివాస్ మరియు సాయి తమ శిష్యుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఫలితాల్లో మెరుగైన రికార్డులను సృష్టిస్తున్న సాయి మెరిట్ హై స్కూల్, ఈ ఏడాది కూడా తన విజయ పరంపరను కొనసాగించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డల ప్రతిభను చూసి గర్వంగా ఫీల్ అవుతున్నారు.